# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజూల దాసు

తెలంగాణ సోమవారం, 03 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 205 పేజీలు 08 వెల : 6/-


## న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం

భారత్ సెమీఫైనల్ ప్రత్యర్థి ఆస్ట్రేలియా




2లో..

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలి



6లో..



## నేడే ఎంఎల్‌సి

# ఓట్ల లెక్కింపు..

ఎన్నికల ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ

ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఈనెల 27వ తేదీన జరిగిన ఒక గ్రాడ్యుయేట్,రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానంతో పాటు మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి, వరంగల్ -ఖమ్మం -నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాలకు పోలైన ఓట్లను సోమవారం(మార్చి 3) లెక్కించనున్నారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఈ మూడు ఎంఎల్‌సి స్థానాలకు మొత్తం 90 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. గెలుపు గుర్రాలు ఎవరనేది సోమవారం తేలనుంది. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికను బిజెపి, కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా

మిగతా 6లో..


## గత ప్రభుత్వం వల్లే కృష్ణా జలాల కేటాయింపులో

# తెలంగాణకు అన్యాయం

### ఎస్ఎల్‌బీసీని పదేండ్లు పడావు పెట్టడంతోనే ప్రమాదం

- సైంధవుడిలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- పాలమూరు రుణం తీర్చుకుంటా
- ఉమ్మడి జిల్లాలో 25 లక్షల ఎకరాలకు నీరు పారిస్తా
- వనపర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




ఎస్ఎల్‌బీసీని పదేండ్ల పాటు పడావు పెట్టడంతోనే కుప్ప కూలిందనీ, ఈ పాపం కేసీఆర్‌ది కాదా అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకు పోతుంటే గుడ్లప్పగించుకుంటూ కేసీఆర్ చూడలేదా అని విమర్శించారు. రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా.. అని గుర్తు చేశారు. కృష్ణా జలాలను ఆంధ్రాకు తరలించుకు పోతున్నారంటే అది కేసీఆర్ దుర్మార్గం వల్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. 811 టీఎంసీలుండే కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరిగేలా 500.12 టీఎంసీలు తీసుకెళ్లేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, ప్రణాళిక బోర్డు వైఎస్ చైర్మెన్ చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవా లకు శ్రీకారం చుట్టారు. వనపర్తి జీజీహెచ్ భవన నిర్మాణం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణం, జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల, జూనియర్ కాలేజీ భవనాలు, వనపర్తి ఐటీ టవర్, శ్రీ రంగాపురం దేవాలయం పనులు, పెబ్బేరు 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రి భవనం, రాజానగరం, పెద్దమందడి బీటీ రోడ్డు నిర్మాణ పనులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు తదితర పనులకు శంకుస్థాపనలు చేశారు.అంతకుముందు వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన ఆయన వనపర్తిలో 12 సంవత్సరాలపాటు అద్దెకు ఉన్న ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని సీఎంకు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఆ ఇంటితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తన పాఠశాల గురువులు, మిత్రులతో కలిసి సీఎం భోజనం చేశారు. వనపర్తి కేడీఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. రుణమేళా, జాబ్ మేళా స్టాల్స్‌నూ పరిశీలించారు. అనంతరం స్థానిక

మిగతా 6లో..

## నీరు విడుదల చేయకుంటే

# రైతుల కోసం రోడ్డెక్కుతాం..

- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇంటి ముందు కూర్చుంటాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయకుంటే రైతుల కోసం రోడ్డు ఎక్కుతామని, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇంటి ముందు కూర్చుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల జిల్లాలోని పలు మండలాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని దేవుని గుట్ట తండాలో సందర్శించారు. సాగునీరు అందక రైతుల పొలాలు ఎండిపోతున్నాయని, వారికి ధైర్యం ఇవ్వడానికి వచ్చానని అన్నారు. సంబంధిత మంత్రితో మాట్లాడటం జరిగిందని, రెండు రోజుల్లో నీటిని విడుదల చేస్తానని హామీ ఇచ్చారన్నారు. రెండు రోజుల్లో నీటిని విడుదల చేయకుంటే రైతుల పక్షాన ఉద్యమాలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ 1500 ఎకరాలను కాపాడడానికి ఈ కాలువను నిర్మించారన్నారు. కాళేశ్వరం నీళ్లు వచ్చాయని చాలా ఆశతో పంటలు వేసుకోవడమే కాకుండా కొత్తగా 150 కొత్త మోటర్లు కొనుగోలు చేసి కాలువల మీద మోటర్లు పెట్టుకొని 'ఆ నీళ్లు వస్తే సాగు అవుతాది, మా జీవితాలు మేము ఆశించిన విధంగా మంచిగా అవుతాయి' అని రైతులందరూ డిసెంబర్, జనవరి మాసంలో వరి పంట నాటు వేశారన్నారు. వేసిన తరువాత కేసీఆర్ మీద కోపంతో కుట్రపూరితంగా అక్కడి నుంచి నీళ్లు తీసుకోకుండా కాళేశ్వరం పాడైపోయిందని చెప్పి అసత్యపు ప్రచారం చేశారని, దాని వల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.

# రోబోలను దించుతాం

- బాధిత కుటుంబాలను ఆదుకుంటాం
- సొరంగ నిర్మాణం మానవ అద్భుతం
- ఎస్ఎల్‌బీసీ ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



సొరంగం ప్రమాదంలో కార్మికులు చిక్కుకొని తొమ్మిది రోజులు అయ్యింది.. కాలం గడిచిన కొద్దీ బాధిత కుటుంబ సభ్యుల్లో ఆందోళన పెరిగిపోతోంది. ఆ కుటుంబాల వారిని అన్ని విధాలా ఆదుకుంటాం. మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు సాగు, తాగు నీరు అందించే ఒక మహా అద్భుతాన్ని ఇక్కడ నిర్మిస్తున్నాం. ఇలాంటి కార్యక్రమంలో ప్రమాదాలు జరగడాన్ని చింతిస్తున్నాం" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శ్రీశైలం దోమలపెంట వద్ద సొరంగంలో జరిగిన ప్రమాద ఘటనా స్థలాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులు, కార్మికులతో సమీక్ష చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కార్మికుల రక్షణకు ఆటంకంగా మారిందన్నారు. ఊబికి వస్తున్న నీళ్ల వల్ల సహాయ చర్యలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. ముఖ్యంగా ప్రమాద స్థలంలో భీకర పరిస్థితులు నెలకొన్నందున ఇక నుంచి రోబోలను సైతం వాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. 4000 క్యూసెక్కులు, 30 టీఎంసీల నీటిని వాడుకోవడానికి 2005-06లో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం మూలకు పడేసిందన్నారు. పనులు చేయకపోగా కనీసం విద్యుత్ బిల్లులు కూడా ఇవ్వకుండా కాంట్రాక్టర్లను ఇబ్బందులు పెట్టిందని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సాంకేతిక సమస్యలను పరిశీలించి నిపుణులను పిలిపించి ఇక్కడి సొరంగం పనులు ఎలా పూర్తి చేయాలో తెలుసుకున్నామన్నారు. కొన్ని విడిభాగాలను అమెరికా నుంచి తెప్పించి మొదలు పెట్టామని తెలిపారు. పనులు జరుగుతున్న క్రమంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఇంజనీర్లు, కార్మికులు ప్రమాదంలో ఇరుక్కోవడం దురదృష్టకరమన్నారు. తొమ్మిది రోజులుగా దేశ, విదేశాల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రయివేటు ఏజెన్సీల నుంచి వచ్చిన నిపుణులను సైతం సొరంగంలో చిక్కుకున్న కార్మికులను కాపాడడానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఆర్మీ, నేవీ, హైడ్రా వంటి 11 సంస్థలు, 500 మంది నిపుణులు ఇక్కడ రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేయడం అభినందనీయమన్నారు. కూలిన మట్టి, నీటి ఊటను తొలగించడానికి ఉపయోగించే కన్వర్ బెల్ట్‌ను మరమ్మతు చేస్తే రెండు రోజుల్లో కార్మికులను

మిగతా 6లో..

TIMES OF VARTHA (03-03-2025)MAD_times of varha main (13-2).qxd 3/3/2025 6:06 AM Page 2



## వైభవంగా నవదుర్గ దేవి దేవాలయ వార్షికోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సిఐఎస్ఎఫ్ కాలనీలో కల నవదుర్గాదేవి దేవాలయ 17వ వార్షికోత్సవం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మండపారాధన, చండీ హెూమం, నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అమ్మవారి చీరల వేలంపాటి నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు దామోదర చార్యులు, పూజారి, దీపారాధడు రఘుపతి పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాదిరెడ్డి సుకుమార్ బాబు,బొంతు సూర్యనారాయణ, సేలం నాగమల్లేశ్వరరావు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం

### భారత్ సెమీఫైనల్ ప్రత్యర్థి ఆస్ట్రేలియా
### వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్ల మాయొఐసీసీ
### చాంపియన్స్ ట్రోఫీ 2025

దుబాయ్ : మన మాయగాడు వరుణ్ చక్రవర్తి (5/42) ఐదు వికెట్ల ప్రదర్శనతో తిప్పేశాడు. వరుణ్ చక్రవర్తి దెబ్బకు 250 పరుగుల ఛేదనలో న్యూజిలాండ్ 205 పరుగులకే కుప్పకూలింది. 44 పరుగులతో భారత్ ఘన విజయం సాధించింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ దశ ఆఖరు మ్యాచ్‌లో గెలుపొందిన టీమ్ ఇండియా.. గ్రూప్-ఏలో అగ్రస్థానం దక్కించుకుంది. దీంతో సెమీఫైనల్లో గ్రూప్-ఏలో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియాతో సెమీఫైనల్లో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైంది. గ్రూప్-బి టాపర్ దక్షిణాఫ్రికాతో న్యూజిలాండ్ మరో సెమీఫైనల్లో ఢకొట్టెన ంది. ఛేదనలో కేన్ విలియమ్సన్ (81, 120 బంతుల్లో 7 ఫోర్లు) అర్ధ సెంచరీతో పోరాడినా.. కివీస్‌కు పరాజయం తప్పలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్ (79, 98 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), హార్దిక్ పాండ్య (45, 45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), అక్షర్ పటేల్ (42, 61 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. న్యూజిలాండ్ పేసర్ మాట్ హెన్రీ (5/42) సైతం ఐదు వికెట్ల ప్రదర్శన చేసినా.. వరుణ్ చక్రవర్తి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.




వరుణ్ మాయజాలం : 250 పరుగుల ఛేదనలో కేన్ విలియమ్సన్ (81) అర్ధ సెంచరీతో కదం తొక్కాడు. ఓ వైపు భారత బౌలర్ల వరుస వికెట్లతో ఒత్తిడి పెంచినా.. కేన్ విలియమ్సన్ కీవీస్‌ను రేసులోనే నిలిపాడు. యంగ్‌తో 32, మిచెల్‌తో 44, లేథమ్‌తో 40 పరుగుల భాగస్వామ్యాలు నిర్మించిన విలియమ్సన్ ఓ దశలోనూ భారత బౌలర్లను ఒత్తిడికి గురి చేశాడు. ఐదు ఫోర్లతో 77 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన విలియమ్సన్‌ను ఊరించిన అక్షర్ పటేల్.. స్టంపౌట్‌గా సాగనంపాడు. అప్పటికి కివీస్ స్కోరు 40.6 ఓవర్లలో 169 పరుగులు. విలియమ్సన్ నిష్క్రమణతో న్యూజిలాండ్ కథ ముగిసింది. ఆ తర్వాత మూడు వికెట్లను భారత్ అలవోకగా పడగొట్టింది. పవర్‌ప్లే తర్వాత మాయ మొదలెట్టిన వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లతో అదరగొట్టాడు. కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ సైతం మెప్పించారు. 45.3 ఓవర్లలో కివీస్ 205 పరుగులకు ఆలౌటైంది.

టాప్ ఆర్డర్ విఫలం : టాస్ ఓడిన టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్‌కు వచ్చింది. గత రెండు మ్యాచుల్లో తొలుత ఫీల్డింగ్ చేసిన రోహిత్‌సేన ఆలోచన సైతం ప్రత్యర్థికి లక్ష్యం నిర్దేశించటమే. కానీ భారత టాప్ ఆర్డర్ దారుణంగా నిరాశపరిచింది. మంచి ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్ (2), రోహిత్ శర్మ (15) సహా విరాట్ కోహ్లి (11) ఏడు ఓవర్లలోపే పెవిలియన్‌కు చేరారు. కివీస్ పేసర్ల మెరుపులకు కండ్లుచెదిరే ఫీల్డింగ్ జతకలవటంతో 30 పరుగులే భారత్ 3 వికెట్లు కోల్పోయింది. భారత టాప్-3 బ్యాటర్లు ఈ స్థాయిలో నిరాశపరచటం ఇటీవల ఇదే ప్రథమం!.

నిలబెట్టిన అయ్యర్, అక్షర్ : కఠిన పరిస్థితుల్లో జతకట్టిన శ్రేయస్ అయ్యర్ (79), అక్షర్ పటేల్ (42) ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. న్యూజిలాండ్ పేస్, స్పిన్‌ను అలవోకగా ఎదుర్కొన్నారు. అయ్యర్, అక్షర్ సహజంగా దూకుడుగా ఆడతారు. కానీ పరిస్థితులకు అనుగుణంగా సమయోచిత ఇన్నింగ్స్‌లు ఆడిన ఈ జోడీ.. స్ట్రయిక్ రొటేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చింది. మూడో వికెట్‌కు 136 బంతుల్లో 98 పరుగులు జోడించింది. మిడిల్ ఆర్డర్‌లో శ్రేయస్ అయ్యర్ ఫామ్ కొనసాగించాడు. నాలుగు ఫోర్లతో 75 బంతుల్లో బాధ్యతాయుత అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఇన్నింగ్స్ గేర్ మార్చే ప్రయత్నంలో అయ్యర్, అక్షర్ వెనుదిరిగారు. అప్పటికి భారత్ స్కోరు 36.2 ఓవర్లలో 172/5.

ఆఖర్లో హార్దిక్ ధనాధన్ : మిడిల్ ఆర్డర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టగా.. లోయర్ ఆర్డర్‌లో హార్దిక్ పాండ్య (45) దంచికొట్టాడు. కెఎల్ రాహుల్ (23), రవీంద్ర జడేజా (16) మంచి ఆరంభాలను సద్వినియోగం చేసుకోలేదు. కానీ ఆఖరు వరకు నిలిచిన హార్దిక్ పాండ్య భారత్‌ను 250 పరుగులకు చేరువ చేశాడు. నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో మెరిసిన హార్దిక్.. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో నిష్క్రమించాడు. నిర్ణీత 50 ఓవర్లలో భారత్ 249 పరుగులు చేసింది. న్యూజిలాండ్ పేసర్ మాట్ హెన్రీ (5/42) ఐదు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.

## కళ్యాణం మహెూత్సవం గ్రామసభ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

సీతంపేట గ్రామంలో శ్రీ ప్రాచీన స్వయంభు గజగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం మహెూత్సవం ఘనంగా నిర్వహించేందుకు దేవస్థాన చైర్మన్ నారగని శ్రీనివాసరావు , ధర్మకర్తలు వెచ్చ మంగ, బూర వీరబాబు, ఈఓ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వ హించి స్వామివారి కల్యాణముకు కావాల్సిన ఏర్పాట్లు ఇతర కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు ఆళ్ల రవీందర్, నారపోగు కొండలరావు, మాజీ ఎంపిటిసి నారపోగు యాకోబు, శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, గ్రామ పెద్దలు వేగ్గళం పాండురంగా చారి, తోటకూరి పానకాలరావు,బయ్యాన శుభస్, పోలూరి సత్యం,కాటమనేని పుల్లయ్య, ఆళ్ల పానకాలరావు, నర్సింగుల భిక్షమయ్య,కొమ్ము గోపయ్య, జక్కుల నాగేశ్వరావు,బూర వెంకట్రావు,కంచర్ల పూర్ణయ్య, పోలూరి రవితేజ, చెట్టిపోగు నాగరాజు,మార్కాపూడి వెంకటేశ్వ ర్లు, జక్కుల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డిఫెన్స్ సంక్షేమ మహిళల కళాశాలను యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొనసాగించాలి


టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లాకు 2017లో మంజూరైనటువంటి డిఫెన్స్ సంక్షేమ మహిళా కళాశా లను యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొనసాగించాలని ప్రస్తుత ప్రిన్సిపల్ పైనుంచి ఎలాంటి ఆదేశాలు లేకపోయినప్పటికీ ఘట్కేసర్ మండలం అంకుషాపురానికి కళాశాలను తరలించడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరు అయినటువంటి కళాశాలను పక్క జిల్లాకు ఏ విధంగా తరలిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. కనీస సౌకర్యాలు కల్పించకుండా వసతులు కావాలని అడిగితే విద్యార్థుల పైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడమే కాకుండా వారి తల్లిదండ్రులను కూడా విద్యార్థులు కలుసుకోకుండా ప్రిన్సిపల్ కక్ష కట్టి పని చేస్తుందని జిల్లాకు మంజూరైనటువంటి డిఫెన్స్ కళాశాల పక్క జిల్లాకు పోతే జిల్లా మంత్రి జిల్లాకు సంబంధించిన ఎంపీలు ఎమ్మెల్యేలు స్పందించకపోవడం అత్యంత బాధాకరమని తక్షణమే ప్రజాప్రతినిధులు స్పందించి డిఫెన్స్ కళాశాలను యాదాద్రి భువనగిరి జిల్లాలోని నడిచే విధంగా ఏర్పాట్లు చేయాలని సొంత భవనం కూడా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు.

## పుట్టపాక పద్మశాలి కుల బాంధవుల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక పద్మశాలి కుల బాంధవుల సమావేశం మార్కండేశ్వర దేవాలయ ప్రాంగణంలో జరిగినది. ఈ సమావేశంలో పుట్టపాకలో ఉన్న మూడు పద్మశాలి కుల సంఘాలను రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకొనుటకు ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ యొక్క స్టీరింగ్ కమిటీలో సభ్యులుగా,చించు రంగారావు,గుండు గోవర్ధన్,కొలను అయోధ్య లీగల్ అడ్వైజర్,గజం గురునాథం,సామల వెంకటేశం మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ,బిట్రా శంకర్రావు, గజం అయోధ్య,గంజి కృష్ణయ్య, వీరిని స్టీరింగ్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ పద్మశాలి కులాబాంధవులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎలక్షన్ ద్వారా ఎన్నుకునే విధంగా ఎలక్షన్లు తయారుచేసి గ్రామ కుల బాంధవులందరికీ తెలియపరుస్తారు. ఎలక్షన్ విధివిధానాలు తేదీ నిర్ణయం చేసి తెలియపరుస్తారు అని తెలిపారు.

## శ్రీ ప్రాచీన ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి శివరాత్రి కవిత విద్యా సాగర్‌ను ఘనంగా సన్మానించిన దేవాలయ కమిటీ అధ్యక్షుడు పాలకూర్ల సతీష్ గౌడ్

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బసవపురం గ్రామ శాఖ మహాసభ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బసవపురం గ్రామ శాఖ మహాసభ నిర్వహించుకోవడం జరిగినది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ పంటలకు కనీసం మద్దతు ధర చట్టం తేవాలని 54 రోజులుగా ఢిల్లీలో రైతు సంఘం నాయకుడు జగదీష్ సింగ్ దలేవాల్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ ఉన్నా కూడా ఈ మోడీ ప్రభుత్వం నమ్మకు నీరు ఎత్తినట్టుగా ఉన్నది రైతులకు రుణమాఫీ చేస్తానని సగం మంది రైతులకుచేసి సగం మంది రైతులకు చేయలేదు రైతు భరోసా 15000 ఇస్తానని ఎలక్షన్ అప్పుడు చెప్పి ఇప్పుడు 12,000 ఇస్తానని మోసం చేస్తున్నారు. తక్షణమే అర్హులైన ప్రజలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం పని మూడు సంవత్సరాలు చేసింది ప్రామాణికం తీసుకోకుండా అర్హులైన అందరికీ ఇవ్వాలని, వ్యవసాయ మార్కెట్లో అత్యధికంగా కమిషన్ వసూలు చేస్తున్నారని మార్కెట్ నార్మ్స్ ప్రకారం తీసుకోవాలని బయట బహిరంగ మార్కెట్లో బస్తా ఆ 60 రూపాయలు పెట్టి రైతు కొనుగోలు చేస్తుంటే 25 రూపాయలు ఇస్తున్నారని, పంట ఖరీదు అయిన తర్వాత కూడా నాణ్యత లేదు అని చెప్పేసి కొర్రీలు పెడుతున్నారని, ట్రాక్టర్ వ్యవసాయపనిముట్లపై సబ్సిడీ ఇవ్వాలని వడ్డీ లేని వ్యవసాయ రుణాలు ఇవ్వాలని లేని పక్షంలో రైతులను సమయకరించి ఉద్యమాలు చేస్తామని, ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి ,



తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి కూచిపూడి రవి , భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం చింతకాని మండల అధ్యక్షులు మార్గం శ్రీనివాసరావు గారు మాజీ సర్పంచ్ బొడ్డు కొండలరావు , చంద్రకాంత్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కమిటీ ఎన్నిక జరిగినది. గౌరవ అధ్యక్షులుగా ఆవుల పెద్ద వేలాద్రి,అధ్యక్షులుగా పల్ల వెంకయ్య, ప్రధాన కార్యదర్శిగా మార్గం సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా ఆవుల వెంకయ్య ,బుర్ర అంజయ్య, దూదిమట్ల ఉపేందర్, చేబ్రోలు రవి ,ఆవుల బాబు ఎన్నుకోవడం జరిగినది.

## చిట్టెపురెడ్డి సంఘం అధ్యక్షుడిగా నర్సరెడ్డి ఎన్నిక




టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో చిట్టెపు రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుబ్బాక నరసరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మోసర్ల మహిపాల్ రెడ్డి, కోశాధికారిగా గంపల శ్రీనివాస్ రెడ్డి, దొంతి మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వాదుల ప్రవీణ్ రెడ్డి ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో పది మందిని సలహాదారులుగా ఎంపిక చేశారు.

## ట్రాన్స్ఫార్మర్ ఇప్పించినందుకు మాజీ జడ్పిటిసికి సన్మానం


టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మోసంపూర్ గ్రామంలోని ఎస్.ఎస్ 3 ట్రాన్స్ఫార్మర్ 63 నుంచి,100 కే.వి ట్రాన్స్ఫార్మర్ ఇప్పించినందుకు ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావును ఆదివారం సాయంత్రం రైతులు శాలువాతో సన్మానించారు. తమ పంటలను కాపాడడానికి విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ ఇప్పించినందుకు తాము రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం సహకారం అందిస్తున్న మీకు ఏ సమయంలోనైనా తాము మద్దతుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మంగలి పోచయ్య, నామాల రాజేందర్, సాకలి గోపాల్, మురళి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండల ఆంధ్రజ్యోతి విలేఖరి భాస్కర్ రావు కుమార్తె వివాహానికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ హాజరయ్యారు. కామారెడ్డి లోని శుభం ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాపతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మండలం పర్వతగిరి సోమల తండా నందు డాక్టర్.కరుణాకర్ లునావతు (బి ఎ ఎం ఎస్ ,ఎండి) సీనియర్ ఆయుర్వేద వైద్యుడు, పంచకర్మ స్పెషలిస్ట్ జీవనజ్యోతి నేచర్ క్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్ ప్రమోద్ రెడ్డి హాస్పిటల్ పక్కన, నెహ్రూ సెంటర్, మహబూబాబాద్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. 150 మందికి మోకాళ్ళ నొప్పులు, కీళ్లవాతం, ఆర్థరైటిస్, రుమటాడ్ ఆర్థరైటిస్, పక్షవాతం, నరాల బలహీనత, స్పాండిలైటిస్, సర్వైకల్ స్పాండిలైటిస్, లూంబార్స్ స్పాండిలైటిస్, పైల్స్, ఫిస్టులా, ఫిషర్ దీర్ఘకాలిక చర్మ వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.




## శ్రీ హనుమాన్ దీక్ష మారాధారణ మహెూత్సవ వేడుకలు ప్రారంభం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష మాల ధారణ చైత్రమాస వేడుకలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. 41రోజులపాటు హనుమాన్ దీక్షను కఠినంగా చేపట్టి ఏప్రిల్ 12 హనుమాన్ జయంతి విరమణ చేస్తారు. కొందరు భక్తులు మహాశివరాత్రి నాడు హనుమాన్ మాల ధారణ చేపట్టి హనుమాన్ జయంతికి విరమణ చేయడం గత కొన్ని సంవత్సరాల నుండి వస్తున్న ఆనవాయితీ. మరికొందరు 41 రోజులు పూర్తయ్యే విధంగా చూసి హనుమాన్ మాలలు వేస్తూ ఉంటారు. ఇంకా కొందరు అర్ధమండలి 21 రోజుల మాల ధరించడం గత కొన్ని సంవత్సరాలు నుండి వస్తున్న ఆచారం. మన ప్రాంతంలో సారంగాపూర్ గ్రామంలో హనుమాన్ దీక్ష జిల్లా గురు స్వామి వేముల నాగభూషణం కరకములచే భక్తులు మాలాధారణ గావిస్తారు. మరికొందరు హనుమాన్ దీక్ష పిఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ కరకములచే మాల ధారణ గావిస్తారు. ఇంకొందరు స్థానిక అర్చకుల వద్ద మాల ధారణ గావించి నిష్టగా దీక్షలు పూర్తి చేయడం జరుగుతుంది. ఒక పూట భోజనం తోపాటు ఉదయం, సాయంత్రం, పాలు, పండ్లు, తీసుకొని ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం, పూజలు చేస్తూ నిష్టగా హనుమం తుని వేడుకుంటారు. బాన్సువాడ పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాలలో వందల సంఖ్య లో స్వాములు హనుమాన్ మాలాధారణ చేపట్టారు. ఎటు చూసినా కాషాయపు రంగు వస్త్రాలతో, భక్తి గీతాలతో గ్రామాలు మారుమోగుతున్నాయి దినం దినం భక్తుల సంఖ్య ఆశించిన స్థాయి కంటే విపరీతంగా పెరుగుతుంది. ప్రజలలో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది అనడానికి ఇది నిలువెత్తు నిదర్శనం.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
03-03-2025
3

# నారాయణ పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ

**ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించిన ఏజీఎం శివాజీ పాటిల్**

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**





టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్/ఆర్మూర్

ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల ఎజిఎం శివాజీ పాటిల్ ముఖ్యఅతిది :గా హాజరై జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో వీడ్కోలు సంబరాలు చాలా సంతృప్తినిస్తాయని, గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో విద్యను అభ్యసించి పదవ తరగతి పూర్తి చేసుకునే సందర్భంలో ఈ పాఠశాలతో పాటు జూనియర్ విద్యార్థులను వదులుకోవడం అనేది అందరిలో మరువలేని బాధను కలిగిస్తుందన్నారు. ఏది ఏమైనప్పటికీ పాఠశాల చదువు క్రమంలో వీడ్కోలు సంబరాలు ఒక ప్రత్యేక అనుభూతిని ఇస్తాయని ఆయన అన్నారు. తమ సీనియర్ 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఈ విధంగా వీడ్కోలు సంబరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఇందులో భాగంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సంబరాల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు చేశారు. పదవతరగతి విద్యార్థులకు తమ మనసులోని భావాలను వ్యక్తపరిచారు. అదేవిధంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. పదవ తరగతి విద్యార్థులు ఎస్ఎస్సి వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని జిఎం గోపాల్ రెడ్డి, డీజీఎమ్ రమణ రెడ్డి, ఏజీఏమ్ శివాజీ పాటిల్ ఆకాంక్షించారు. ఇందులో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ నరేష్ , అజీమా, కల్పనా, ఏవో నవీన్, డిన్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టికను పట్టివేత

**నూతనకల్ ఎస్సై వీరన్న పోలీస్ సిబ్బంది**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రంలోని స్థానిక క్రాస్ రోడ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న నాటు సారాను తయారుచేసే నల్ల బెల్లం, మరియు పటికను మద్దిరాల పోలీసులు పట్టుకున్నారు. మద్దిరాల మండలం మామిండ్ల మడవ గ్రామానికి చెందిన షేక్ ఖాదర్, షేక్ మదర్ నిషేధిత నాటు సారా తయారు చేసే నల్ల బెల్లం 30 క్వింటాళ్లు,పటికను ఆంధ్రప్రదేశ్ చిత్తూరు నుండి బొలెరో మాక్స్ వాహనం కె ఏ 40బి5858 ద్వారా అక్రమ రవాణా చేస్తుండగా తనిఖీలలో పట్టుకున్నారు. బొలెరో మాక్స్ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వీరన్న మాట్లాడుతూ అక్రమ ఇసుక నల్ల బెల్లం రేషన్ బియ్యం రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం హైదరాబాద్ నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ హాజరై, శివచరణ్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విధానసభ మాజీ సభాపతి దుద్దిల్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు పురస్కరించుకొని, ఆ ప్రజా నాయకుడికి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయబారపు కిరణ్ మాట్లాడుతూ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ను సమర్ధవంతంగా నడిపిస్తూ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనదైన ముద్ర వేస్తున్న శివ చరణ్ రెడ్డి వెంబడి రాష్ట్ర యువత వెన్నంటి ఉంటుందని తెలిపారు. ముందు ముందు జరిగే యువజన కాంగ్రెస్ కార్యక్రమాలను పట్టణంలో సైతం పెద్ద ఎత్తున విజయవంతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యాదవ్‌లు రాజకీయంగా ఎదగాలి

**ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటాను**

**కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ గుండెపుడి గ్రామంలో రామాలయ దేవుడిని దర్శించుకొని అనంతరం యాదవుల కులదైవం అయినటువంటి గంగమ్మ గుడిని సందర్శించారు. ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ మాట్లాడుతూ గంగమ్మ తల్లి గుడికి సంబంధించిన విద్యుత్ సౌకర్యాలను అందిస్తానాని యాదవ్ లకు హామీ ఇచ్చారు. గుడికి సంబంధించిన తదితర కార్యక్రమాలకు హాజరై రానున్న రోజుల్లో యాదవుల సంబంధించిన ఏ కార్యక్రమాలకైనా అటెండ్ అవుతాను.ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి కిసాన్ పరివారు అండగా ఉంటుందని యాదవులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదే దారిలో ఉన్న గౌడుల కులదైవం అయినటువంటి కాటమయ్య గుడినీ దర్శించుకున్నారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేశారు. ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి సవార్ లచ్చమ్మ దేవతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూడా గ్రామ ప్రజలకు త్వరలో అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ కోఆర్డినేటర్ అయినటువంటి ప్రవీణ్ ఇంటికి వచ్చి గ్రామస్తులతో కొంతసేపు మాట్లాడి మిగతా కార్యక్రమాలకి హాజరు కావడానికి వెళ్లారు.



ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న విగ్రహ దాత, భయ్య సోమన్న మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు గుండెపుడి గ్రామ కో ఆర్డినేటర్ సురబోయిన ప్రవీణ్ కుమార్ గ్రామ పెద్దలు కోట వెంకటరెడ్డి పాపిరెడ్డి మల్లారెడ్డి వడ్లకొండ బాబు పులుసు మల్లేశం ఈశ్వర్ డాక్టర్ పిచ్చయ్య, రేఖ వెంకన్న, బింగి రమేష్ యాదవ్, గడ్డం వెంకన్న యాదవ్ , బింగి లింగమంతులు యాదవ్ ముఖ్యంగా యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే చాంపియన్షిప్‌లో మొదటి స్థానం సాధించిన సునార్కర్ బాలాజీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన మూడవ జాతీయ ఓపెన్ కరాటే చాంపి యన్షిప్ లో పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థి సునార్కర్ బాలాజీ గ్రూప్ కట లో మొదటి స్థానం సాధించాడు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లా డుతూ మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన ఓపెన్ కరాటే చాంపియన్షిప్‌లో అసాధ్యమైన మార్షల్ ఆర్ట్స్ ను ప్రదర్శించి, బాలాజీ గ్రూప్ కట లో మొదటి స్థానం సాధించడం సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. బాలాజీ భవిష్యత్తులో అత్యుత్తమ విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, బాలాజీకి అభినందనలు తెలియజేశారు.

# పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





పట్టుదలతో విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకునేందుకు కృషి చేయాలని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య సూచించారు. ఆచన్ పల్లి లోని ఇందూర్ హైస్కూల్ లో జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారన్నారు.ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. పట్టుదలకు తోడు కృషి ఉంటే మంచి మార్కులు సాధించ గలుగుతారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు. చదవుతో ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు.ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అత్యున్నత స్థానాలలో ఉన్నారని,పలు దేశాలలో సైతం స్థిరపడ్డారని లయన్ బసవేశ్వర్ రావు అన్నారు. విద్యా సంస్థ బోధన అంకిత భావం తదితర అంశాలపై పాఠశాల తీసుకుంటున్న శ్రద్ధ వల్లే సాధ్యమవుతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కిషోర్ మాట్లాడుతూ 23వ వార్షికోత్సవం విద్యార్థులతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల ప్రోత్సాహమే పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి తాము అహర్నిశలు కృషి చేస్తున్నామని వివరించారు. విద్యార్థులలో దాగున్న ప్రతిభను వెలికి తీయడానికి పాఠ్యాంశాలతో పాటు ఇతర అంశాలపై కూడా శ్రద్ధ చూపు తున్నామని వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ట్రస్మా సభ్యులు పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మెన్ నరసింహారెడ్డి,సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ భూమా౼ ఒడ్డి, బోధన్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస్ రావు, ట్రస్మా సభ్యులు హరికృష్ణ జయప్రకాష్, రాజు, సురేష్,సురేష్, బోధన్ స్కూల్స్ కాలేజెస్ డైరెక్టర్స్ ,లయన్స్ సంస్థ ప్రముఖులు ,పాఠశాల ప్రధానో పాధ్యాయులు కే ఎస్ రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ స్వాతి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు దుద్దిల్ల శ్రీపాద రావు అని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సింగరేణి ఏరియాలోని కేకే ఓసీపీ గని మేనేజర్ రామరాజు తెలిపారు. ఆదివారం ఏరియాలోని కేకే ఓసిపి ప్రాంగణంలో శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా ఆయన సమర్ధవంతగా విధులు నిర్వహించారని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఎస్ఓ రవీందర్, యూనియన్ నాయకులు, ఓసిపి సిబ్బంది పాల్గొన్నారు.




## క్రేజీ స్టార్స్ అఫ్ ది ఇయర్-2025 అవార్డుల ప్రధానోత్సవాన్ని విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మార్చి 4న నిర్వహించనున్న క్రేజీ స్టార్స్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అకాడమీ వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజులు కోరారు. ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్లో కార్యక్రమ వాల్ పోస్టర్లను పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ రంగాలలో సేవలందిస్తూ, రాణిస్తున్న వారిని గుర్తించి, అవార్డులతో వారిని సత్కరించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం అకాడమీ వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ, క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని ఆయా రంగాల్లో రాణిస్తున్న ప్రతిభా మూర్తులకు ఈ అవార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అకాడమీ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా కవులు దరువు ఎల్లన్న, తీన్మార్ రవి, మాట్ల తిరుపతి, పల్లె నరసింహ, భోగే అశోక్, యూట్యూబ్ స్టార్స్ సౌజన్య, అమూల్య, స్నేహ, రౌడీ హరీష్, పూజ తదితరులు హాజరుకానున్నారని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, ఉపాధ్యక్షుడు సకినాల శంకర్, అకాడమీ అధ్యక్షుడు పులిపాక శ్రీనివాస్, కార్యక్రమ ఆర్గనైజర్లు అంతర్పుల మధు, కలువల శ్రీనివాస్, ఉప్పులేటి రాజమౌళి, ఎనగందుల రజనీకాంత్, సీనియర్ డ్యాన్స్ మాస్టర్లు రాకం సంతోష్, కొండపర్తి సది, సునార్కర్ రాంబాబు లు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు శ్రీపాదరావు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



శాసనసభ్యుడిగా, ప్రజల ప్రతినిధిగా ప్రజా శ్రేయస్సు కోసం విశిష్ట సేవలు అందించిన దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేసి, విశిష్ట సేవలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి శ్రీపాదరావు అని కొనియాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో జన్మించిన శ్రీపాదరావు మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా వివిధ పదవులలో పని చేశారని తెలిపారు. వినూత్న సంస్కరణలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ప్రభుత్వం శ్రీపాదరావు జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఎస్సి కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (03-03-2025)MAD_times of varha main (13-2).qxd 3/3/2025 6:07 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
03-03-2025


# కన్నుల పండువగా కుర్నాపల్లి ఉమామహేశ్వరుని రథోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి గ్రామంలో గల ఉమామహేశ్వర ఆలయంలో రథోత్సవం కన్నులపండువగా కొనసాగింది. మహాశివరాత్రి నుండి కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు సోమ వారంతో ముగియనున్నాయి. ఈమేరకు ఆదివారం రథోత్సవ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు కలిసి అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. పూలతో, మామిడి తోరణాలతో అందంగా అలంకరించిన రథంలో నాగ సహిత మహేశ్వరుణ్ణి ఉంచి గ్రామంలోని వీధుల్లో ఉరేగించి ఊరి చివర వరకు తీసుకెళ్లి నెలవంక చూసి తిరిగి ఆలయం వద్దకు రథాన్ని భక్తులు తీసుకువచ్చారు. అనంతరం స్వామివారిని పల్లకిలో ఉంచి పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు పోటీపడి రథాన్నిలాగారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డిలు మాట్లాడుతూ... ఉదయం నుండి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారన్నారు. ఆలయ ఆవరణలో వివిధ రకాల దుకాణ సముదాయాలు, తినుబండారాల దుకాణాలు వెలియడంతో భక్తులతో ప్రాంగణం కిటకిటలాడింది. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. నేటితో ఉత్సవాలు ముగియనున్న నేపథ్యంలో నేడు చక్ర తీర్థం, జాతర కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం గాంధారి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి, ఆలయ పూజారి గణేష్ శ్యామ్, కుర్నాపల్లి ఉమా మహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ దమ్మన్నగారి సురేందర్ రెడ్డి, కొంద్ర సంజయ్, పరిగె సాయిలు, ఎండి ఎజాజ్ ,పరిగెసుమన్, రవీందర్ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్, కృష్ణారెడ్డి, గాందరి అనిల్ రెడ్డి, గాండ్ల గంగాధర్, కొప్పుల సంతోష్ రెడ్డి, ఎల్కి రవీందర్ రెడ్డి, గ్రామపెద్దలు, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి


టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం మంచ్యతండాలో కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మంచ్య తండాకి చెందిన లాకావత్ లాల్ సింగ్ కు సంబంధించిన గొర్రెలు రాత్రి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గొర్రెల మందలోకి కుక్కలు చొరబడి 10 గొర్రెలను చంపేశాయి. సుమారుగా రూ.1లక్ష నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కన్నీరు మున్నీరు అయ్యారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ





:బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు వివాహాది, శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారంభాస్కరెడ్డి. మోస్రా మండల కేంద్రంలోని మోటాడి రెడ్డి సంఘంలో బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి , పోచారంసురేందర్ రెడ్డి లతో కలిసి చందూర్ కర్లం శంకర్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులు భరత్రెడ్డకీర్తిరెడ్డిలకుశుభాకాంక్షలు తెలిపారు. .వర్ని మండల కేంద్రంలోని సిసిడి ఫంక్షన్ హాల్లో జాకోర రావుట్ల గంగవ్వ - గంగారాం ల కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులు శివకుమార్ - అనుప లకు శుభాకాంక్షలు తెలిపారు .బీర్కూర్ మండల కేంద్రంలో బీర్కుర్ మాజీ ఎంపీటీసీ సందీప్ ల కుమారుడు శ్రీకర్ కుమార్తె శాన్విల నూతన వస్త్రధారణ మహోత్సవానికి హాజరైశుభాకాంక్షలుతెలిపారు. బాన్సువాడ మండలం పోచారం జనరల్ ఫంక్షన్ హాల్ లో పోచారం గ్రామస్థులు వెంకట్ రాములు చారి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు పవిత్ర విఠల్చారిలకుశుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

# ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవి మరింత బాధ్యతను పెంచింది

## శక్తివంచన లేకుండా అహర్నిశలు సంఘ బలోపేతానికి కృషి చేస్తా

## ఎన్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి వరదబట్టు వేణు రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షునిగా వ్యవహరించి సుదీర్ఘకాలం అనంతరం రాష్ట్ర కార్యదర్శి హోదా కల్పించడం తనకు మరింత బాధ్యతలను పెంచిందని నూతనంగా నియమితుడైన వరదబట్టు వేణు రాజు అన్నారు. ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరదబట్టు వేణు రాజ్ నియామకం జరిగింది. ప్రస్తుతం వేణు రాజ్ ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కమిటీలో నియామకమైన సందర్భంగా వరదబట్టు వేణు రాజ్ విలేకరులతో మాట్లాడుతూ గత 7 సంవత్సరాలుగా జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా అనేక విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలో విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన తన కష్టాన్ని గుర్తించి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇంచార్జ్ లు మహమ్మద్ ఫహద్, ప్రతీక్ సింగ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి, నియామకానికి కృషిచేసిన జిల్లా కాంగ్రెస్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నియమించిన జిల్లా ప్రధాన కార్యదర్శిలలో నాకు మొదటి ప్రాధాన్యత కల్పించడంతో నా మీద మరింత బాధ్యత పెరిగిందని, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా ఎలాగైతే విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేశానో అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా శక్తివంచన లేకుండా అహర్నిశలు విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, నా ఈ ప్రయాణంలో నాకు సంపూర్ణ మద్దతు తెలిపి నాకు సహాయ సహకారాలు అందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, నాతోటి జిల్లా కమిటీ ఎన్ ఎస్ యు ఐ సభ్యులకు, నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇకపై కూడా మీ అందరి సహాయ సహకారాలు అమూల్యమైన సూచనలు నాకు అందజేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గంలోని పలు మండలాల్లో నిర్వహించిన వివాహాది శుభ కార్యక్రమాలలో రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరై ఆదివారం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు, అభినందనలు, తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులున్నారు.

# ఐడీఓసీలో అధికారికంగా శ్రీపాదరావు జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు అదనపు కలెక్టర్ అంకిత్ విచ్చేసి, శ్రీపాదరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా శ్రీపాదరావు అందిం చిన సేవలను స్మరిస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి జె. ముత్తెన్న, ఎన్.ఐ.సీ అధికారి మధు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులున్నారు.

# శ్రీ కోట దుర్గమ్మ ఆలయం వద్ద హనుమాన్ స్వాముల బిక్ష మహోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయం వద్ద రెండవ వార్షికోత్సవ సందర్భంగా పురస్కరించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా హనుమాన్ మాల ధరించిన స్వాముల కు అన్న ప్రసాద వితరణ దాత గంగా లక్ష్మీనారాయణ, అరుణ్ గుప్తా వారి ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేశారు. బాన్సువాడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి 108 మంది స్వాములు బిక్ష మహోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు, ఇచ్చారు. మూడు రోజులపాటు నిర్వహిం చే హోమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ప్రతినిధులు బాసం కాశీనాథ్, నరేష్, తోపాటు శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి గురుస్వాములు నసురుల్లాబాద్ సాయ గౌడ్, అంబిలిపూర్ రాజు, గోక న్ శంకర్ గౌడ్, కొండ నగేష్, ముత్యాల సాయిబాబా, పల్లికొండ సాయిబాబా, తోపాటు ఆలయ కమిటీప్రతినిధులు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎస్సీ ,ఎస్టీ, జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ అన్నయ్య బందెల శ్రీనివాస్ కుమార్తె వివాహం వారి స్వగృహం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రౌత్ పల్లి గ్రామంలో ఆదివారం ఉన్నందున మన అసోసియేషన్ తరపున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న, రాష్ట్ర నాయకులు అరెల్లి మల్లేష్ తదితరులు.

# ఘనంగా దాస్ హనుమాన్ ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకలు






టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో గల దాస్ హనుమాన్ ఆలయ 5వ వార్షికోత్సవాన్ని ఘనంగా ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుండి హనుమంతుని విగ్రహానికి పంచామృత అభిషేకం, అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో యజ్ఞ హోమం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ...గత ఐదు సంవత్సరంల క్రితం గ్రామస్తుల, దాతల సహకారంతో అలయ పునర్నిర్మానం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుల్ని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బందెల రాజశేఖర్ కి రోడ్డు ప్రమాదం జరిగి, ఒక కాలును కోల్పోయిన విషయం అందరికీ తెలిసిందే. వారిని మాజీ ప్రధానకార్యదర్శి అరెల్లి మల్లేష్ తో కలిసి ఆదివారం పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న. ఈ సందర్బంగా ఆరోగ్యం విషయమై పలు సూచనలు, సలహాలను అందించడం జరిగింది.





since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
03-03-2025
5

# ఉచిత డెర్మాటాలజీ ఈఎన్‌టీ వైద్య శిబిరానికి విశేష స్పందన

**మరిన్ని విభాగాలతో ఉచిత వైద్య శిబిరాలు : డైరెక్టర్ కమలాకర్**

**నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఆసుపత్రి లక్ష్యం : సిఇఓ డా.యోబు**


టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సమాజంలోని నిరుపేదలకు అతి తక్కువ ఖర్చులతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని ప్రముఖ రేకి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ అన్నారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని రాందేవ్ రావు ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత డెర్మాటాలజీ ఈఎన్ టీ మెగా వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అతి తక్కువ వైద్య ఖర్చులతో సమాజానికి సేవ అందిస్తున్న రాందేవ్ రావ్ ఆసుపత్రి యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ మాట్లాడుతూ స్థానికుల అభ్యర్థన మేరకు ఆసుపత్రిలోని మరిన్ని విభాగాలతో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పేదలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడమే ఆసుపత్రి ప్రధాన లక్ష్యమన్నారు. అనంతరం ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడంలో రాందేవ్ రావు ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుందన్నారు. ఆదివారం ఆసుపత్రిలో నిర్వహించిన డెర్మాటలజీ ఈఎన్ టీ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మంది రోగులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నా రన్నారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, విక్రందేవ్ రావు,మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి స్థానికల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఈ వైద్య శిబిరంలో చెవి నొప్పి, వినికిడి సమస్య, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు మూసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేడు శ్వాస, అలర్జీలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్.శ్వేత, డాక్టర్ లావణ్యలు ఈ వైద్య శిబిరాన్నిపర్యవేక్షించారన్నారు. డాక్టర్ల సలహామేరకు అవసరమైన వారి కు సిటి స్కాన్ వేయి రూపాయలకు, ఎంఆర్ఐ స్కాన్ రూ.2 వేలకే చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య పరీక్షలతో పాటు మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు,అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పేను కొరకడం, గోరుచుట్లు ఇన్ఫెక్షన్ లకు కూడా పరీక్షలు చేయడం జరిగిందన్నారు.డాక్టర్లు సి.స్వాతి, డాక్టర్. కె. శ్రీహర్ష ల పర్యవేక్షణలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. డాక్టర్ల సలహామేరకు రోగులకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పిటీఏ, ఐఎంపి, ఓఏఈ వైద్య పరీక్షలను ఉచితంగా చేశామన్నారు. వినికిడి పరికరాల కొనుగోలు చేసే రోగులకు ప్రత్యేక రాయితీఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డిఎంఓ లకు, అడ్మిన్ మేనేజర్లకు, పారా మెడికల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రేమ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అల్లాపూర్ డివిజన్ జనసేన నాయకులు నీలగిరి సుబ్బారావు ఆహ్వానం మేరకు యూసఫ్‌గూడ లోని శౌర్య కన్వెన్షన్ లో కుమారుడు వెంకట్ సాయి ప్రవీణ్ కోడలు అఖిల, ఫతేనగర్ డివిజన్ భగత్ సింగ్ పార్క్ కమ్యూనిటీ హాల్లో బిజెపి సీనియర్ నాయకులు రమేష్ రాథోడ్, కుమార్తె తులసి అల్లుడు శివశంకర్, కూకట్‌పల్లి పాపారాయుడు నగర్ అశోక గార్డెన్స్ లో పావని, మహేష్ ల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నీలో జిల్లా ఉద్యోగులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్లో నిజామాబాద్ జిల్లాకు చెందిన వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు ప్రాతినిధ్యం వహించారు. ప్రతి సంవత్సరం సివిల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ క్రీడా పోటీల్లో భాగంగా ఈ సంవత్సరం ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ ఆంధ్ర ప్రదేశ్ లోని ఈస్ట్ గోదావరి జిల్లా కాకినాడలో జరిగాయి. అయితే తెలంగాణ రాష్ట్ర మహిళా హాకీ జట్టుకు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఎండల స్వప్న నాయకత్వం వహించారు. స్వప్న ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. అదేవిధంగా పురుషుల తెలంగాణ రాష్ట్ర హాకీ జట్టుకు వర్ని మండలం లోని జాకోర జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న డాక్టర్ పందిరి స్వామి కుమార్ రాష్ట్ర జట్టుకు నాయకత్వం వహించారు. అదేవిధంగా హైదరాబాద్ లోని ఏజీ ఆఫీస్ లో సీనియర్ ఆడిటర్ గా పనిచేస్తున్న గరుగుల సుమన్ కుమార్, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇన్కమ్ టాక్స్ ఆఫీసులో ఆఫీస్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న రేంజర్ల శివకుమార్, హైదరాబాద్ లోని వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎమ్. ఏ. ముఖిమ్ ఖురేషి, కామారెడ్డి లోని అటవీ శాఖలో బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కొమరవెల్లి నర్సింగ్ తెలంగాణ రాష్ట్ర పురుషుల హాకీ జట్టులో ప్రాతినిధ్యం వహించారు. అదేవిధంగా మహిళ జట్టులో మామిడిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న వనపర్తి భారతి, చౌట్పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఠాకూర్ వర్ష, ఆర్మూర్ లోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ హిందీ పండిత్ గా పనిచేస్తున్న పెరికి రాణి, మదన్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న గిట్ల ఇందిరా, అంక్సాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్గా పనిచేస్తున్న చెర్ల దేవ సుకన్య రాణి, ఆర్మూర్ లోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న రుద్రం కవిత మహిళా జట్టులో ప్రాతినిధ్యం వహించారు.

# బోర్లంలో బారాస క్యాలెండర్ ఆవిష్కరణ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బొర్లం గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్లు, డైరీలను ఆదివారం కార్యకర్తలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బొర్లం గ్రామ బిఆర్ఎస్నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# యధావిధిగా ప్రజావాణి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 3వ తేదీ నుంచి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసన మండలి ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పోలింగ్ ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సిహెచ్ సింధు శర్మ ఆదేశానుసారం నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డి.సీ.పీ (అడ్మిన్) జి. బస్వరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 90వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదనపు డి.సి.పి (అడ్మిన్) బసవ రెడ్డి మాట్లాడుతూ ఈయన 1935 మార్చ్ 2న కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధా కిష్టయ్య, కమలాబాయి దంపతులకు జన్మించాడన్నారు. అమ్మమ్మ నివాసముండే నాగపూర్ లో పుట్టిన ఆయన ప్రాథమిక విద్య ధన్వాడ గ్రామంలో చదువుకున్నారన్నారు. ఈయన మూడుసార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికై శాసనసభ స్పీకర్ గా పనిచేశారని గుర్తు చేశారు. ఈయన ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే వారని, 1999 ఏప్రిల్ 13 సంవత్సరంలో మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్ళి వస్తున్న సమయంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సలైట్లు ఆపి ఆయనతో మాట్లాడాలని చెప్పి, లోపలికి తీసుకెళ్లి తుపాకీ తూటాలతో విగత జీవున్ని చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసిందని, ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుడిని నిష్కారణంగా హతమార్చిన మావోయిస్టులపై విమర్శలు గుప్పుమన్నాయన్నారు. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొందని, ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకునే నక్సలైట్స్ లు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా విమర్శించారని ఆయన వివరించారు. ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో అదనపు డి.సి.పీ (ఏ.ఆర్) రాంచందర్ రావు, ఆఫీసు సూపరింటెండెంట్ శంకర్, ఆర్ఐ (వెల్ఫేర్) శ్రీనివాస్, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి. ఆర్.బి సి.ఐ సతీష్, సిబ్బంది, సి.ఎస్బి, ఆర్.ఎస్.ఐ నిషిత్, ఐటి కోర్, పోలీస్ కంట్రోల్ రూమ్, సెంట్రల్ కంప్లెంట్ సెల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# పంటలకు సరిపడా నీటి సరఫరా ఉండాలి..

**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి /రెంజల్

రభీలో రైతులు వేసిన పంటలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంటలకు సరిపడా సాగు నీటి సరఫరా ఉండాలని,ఎట్టి పరిస్థితి ల్లో సాగు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ఇరిగేషన్ అధికారుల పైన ఉందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.రెంజల్ మండలంలోని బోర్గాం తాడ్ బిలోలి గ్రామాలను ఆదివారం సందర్శించి నిజాంసాగర్ కెనాల్లని పరిశీలించి అనంతరం రైతులతో చర్చించారు. నీటి సరఫరాపై ఇరిగేషన్ అధికారులతో వివరాలు సేకరించారు.తడులవారీగా ఎట్టిపరిస్థిల్లో సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తాడ్బిలోలి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుచున్న బోయకిరణ్ అనేవ్యక్తి తల్లి అగ్గు గంగామణికి వైద్య ఖర్చుల నిమిత్తము ప్రభుత్వం తరఫున రెండు లక్షల 50వేల రూపాయల ప్రొసీడింగ్ కాఫీని అందజేశారు.అనంతరం రెంజల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆగి కొద్దిసేపు రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తాహేర్ బిన్ హందన్, మండల అధ్యక్షుడు మోబీన్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు,రైతులు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంప్ హౌస్ వద్ద ట్రాన్స్ ఫార్మర్ చోరీకి యత్నం..





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలూర మండల శివారులోని ఎత్తిపోతల పంప్ హౌస్ వద్ద గల ట్రాన్స్ ఫార్మర్ లోని కాయిల్స్ చోరీ చేసేందుకు దుండగులు ప్రయత్నిస్తున్న సమయంలో శబ్దం రావడంతో ఆపరేటర్ లక్ష్మణ్, వాచ్ మెన్ నర్సయ్య అప్రమత్తమయ్యారు.చోరీకి వచ్చిన దుండగులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వారిపై దాడి చేసి పారిపోయారు.దుండగులు మరాఠీ లో మాట్లాడడంతో మహారాష్ట్ర నుండి వచ్చినట్లు రైతులు అనుమానిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళలు సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించాలి

**శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహిళలు సమాజంలో సామాజిక సేవ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించాలి - శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం." ఉమెన్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ (డబ్ల్యూ ఐ ఎస్ ఈ ) %ఠ% బి 2బి ఎక్స్‌పో 2025 హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సి ఓ డబ్ల్యూ ఈ నేషనల్ కాన్ఫరెన్స్‌కు శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం హాజరై మహిళా వ్యాపారవేత్తలకు, బి 2బి కార్యక్రమాలకు తన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరంగం ఫౌండేషన్, సి ఓ డబ్ల్యూ ఈ (కాన్ఫడరేషన్ ఆఫ్ ఉమెన్స్ ఇంట్రెప్రెనేర్స్ ) మధ్య అవగాహనా ఒప్పందం (ఏం ఓ యూ ) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇద్దరు సంస్థలు కలిసి నూతన మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధికి, వ్యాపార అవకాశాల విస్తరణకు సహకరించనున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 108 మంది మహిళా వ్యాపారవేత్తలకు శక్తి అవార్డులు ప్రదానం చేయబడినాయి. అలాగే 40 పైగా బయ్యర్లు (ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థలు), 70 పైగా సెల్లర్లు పాల్గొన్న బి 2బి ఎక్సపో ఈవెంట్ జరిగింది. శ్రీమతి ఇందుమతి శ్రీరంగం గారు ఈ సమ్మిట్‌లో శ్రీరంగం ఫౌండేషన్ తరఫున రెండు రోజులపాటు పూర్తిగా పాల్గొని మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి మద్దతుగా ఫౌండేషన్ చేసే కృషిని వివరించారు. శ్రీరంగం ఫౌండేషన్ మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధిలో విశేష సేవలు అందిస్తున్న సంస్థ అని అన్నారు. మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడంలో శ్రీరంగం ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఇందుమతి శ్రీరంగం తన ప్రసంగంలో తెలిపారు. సిఓడబ్ల్యూఏ తో కలిసి పని చేయడం ద్వారా మరిన్ని మహిళలకు మద్దతు అందించేందుకు శ్రీరంగం ఫౌండేషన్ కట్టుబడి ఉందని ఆమె వెల్లడించారు.

# భారత కంపెనీలు గ్లోబల్ లీడర్లుగా

**నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు దేశాభివృద్ధికి తోడ్పడాలి: రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ పిలుపు**

ప్రస్తుతం ఉన్న జనరేషన్ మార్పు అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భారత కంపెనీలు గ్లోబల్ లీడర్‌లుగా ఎదగాలని, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు దేశాభివృద్ధికి తోడ్పడాలని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా, కందిలోని హైదరాబాద్ ఐఐటిలో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా 'ఏక్ పే డ్ మాకేనామ్' పేరిట ఐఐటి ఆవరణలో ఆయన మొక్కను నాటారు. ఆవిష్కరణలు, ఆర్థిక వ్యవస్థ, పలు అంశాలను విద్యార్థులతో ఆయన పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విభిన్న సంస్కృతులు, భాషల నేపథ్యం భారతదేశమని, 5 వేల సంవత్సరాల పూర్వం నుంచి భారతదేశం మేధోపరంగా ఉన్నతంగా ఉందని అన్నారు. అభివృద్ధి, ఆవిష్కరణలపై కార్పొరేట్ పెట్టుబడి అవసరాన్ని ప్రాముఖ్యతగా పేర్కొన్నారు. ఐఐటి హైదరాబాద్‌ను ఆలోచన, ఆవిష్కరణ, సాధనలో అగ్రగామిగా నిలిపినందుకు ప్రశంసించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 03-03-2025


## ఎస్ఎల్‌బిసీ టన్నెల్ ప్రమాదంలో మృతి చెందిన
# కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

ఎస్.ఎల్.బి.సీ టన్నెల్ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని పిడిఎస్ యి రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్.ఎల్.బీ.సీ సొరంగ మార్గం ప్రమాదవశాత్తు పై కప్పు కూలడంవల్ల టన్నెల్ లో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజనీర్లు ప్రమాదానికి గురై పదిరోజులు గడిచినా తక్షణ చర్యలు తీసుకోకపోవడంతో టన్నెల్ బోరింగ్ మిషన్, కట్టర్ల మధ్య భాగాల్లో పనిచేస్తున్న కార్మికులు బయటకు రాలేక సొరంగంలోనే ఇరుక్కుపోయ రన్నారు. ఊపిరాడక విగతాజీవులుగా మరి ప్రాణాలు కోల్పోయారు. గత పాలకుల అసమర్థత, నేటి పాలకుల నిర్లక్ష్యం, అధికారుల ముందు చూపు, లికాంట్రాక్టర్ ల నిర్లక్ష్యం కారణ ంగా ఎనిమిది మంది ప్రాణాలు పోయాయి, ఈ ఘటనపై వెంటనే పూర్తి విచారణ జరిపించాలని, ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కక్కరికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రెసియా చెల్లించి, కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్.ఎల్.బీ.సీ సొరంగ మార్గం పనులు గత 10 సం,, రాలుగా నిలిచిపోవడం, అందులోని టి.బి.ఎం దెబ్బతినడం, వర్షపునీరు చేరడం ద్వారా భూమి పొరలు దెబ్బతిని ఈ ప్రమాదం జరిగిందని అర్థం అవుతుంది. సంవత్సరాల తరబడి సొరంగ మార్గం పనులు నత్తనడకన



సాగడంతో కార్మికులు ప్రమాదంలో చనిపోయారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

## ఉగాది నుంచి గద్దర్ సినీ అవార్డులు

### భక్త రామదాసు జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### కళలు సమాజ వికాసానికి దోహదపడాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : ఉగాది పండుగ నుంచి గద్దర్ సినీ అవార్డులు ఇవ్వనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్.బి స్టేడియంలో నిర్వహించిన భక్త రామదాసు జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ, రోడ్లు భవనాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కళలను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. దశాబ్ద కాలంగా గత ప్రభుత్వం కళాకారులకు నంది అవార్డులు ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం రాగానే సినిమా కళాకారులను ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే నంది అవార్డులకు గద్దర్ పేరు పెట్టామని, ఈ అవార్డులను ఉగాది పండుగ నుంచి ఇవ్వబోతున్నట్లు స్పష్టం చేశారు. నాటక పోటీలను నిర్వహించి కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు. కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, కళారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఆయన అన్నారు. సినిమా కళాకారులకు పురస్కారాలు ఇచ్చినట్లుగా సంగీత నాటక కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కళలను ముందుకు తీసుకెళ్లే వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రజా ప్రభుత్వం కల్పిస్తున్నదని చెప్పారు. కళలను కళాకారులను చిత్తశుద్ధితో ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రభుత్వం మనదని, ఇకపై ప్రతి యేటా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భక్త రామదాసుగా పిలవబడే కంచర్ల గోపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్..




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అక్కలదేవ్ గోపాల్ యాదవ్, మల్లమ్మ కూతురు వివాహం ఆదివారం మూసాపేట ఆంజనేయ నగర్ లోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ముఖ్యఅతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు.సుఖసంతోషాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గోపిశెట్టి రాఘవేందర్, సుధాకర్ రెడ్డి ,లక్ష్మయ్య, నయీమ్, తదితరులున్నారు.

## ఘనంగా కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి జన్మదిన వేడుకలు..

### శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా, మహేందర్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి 121 డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆర్.సతీష్ అరోరా, దీనబంధు కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ ప్రభృతులు జూపల్లిని నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహేందర్ నాయక్ మాట్లాడుతూ, కార్పొరేటర్ జూపల్లి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ డివిజన్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కితాబిచ్చారు. అంతకుముందు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కె.నవీన్ కుమార్ ప్రభృతులతోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు జూపల్లిని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మైనింగ్ కాంట్రాక్టర్ పై దాడి

తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త



తిరుమలగిరి మండలం తొండ గ్రామం గ్రామ పంచాయతీలోని సర్వే నెంబర్ 98 లో గల పూరెల్ల గుట్టను ప్రభుత్వం మైనింగ్ పరిమిషన్ ఇవ్వడంతో సంబంధిత పటేల్ అండ్ కో కాంట్రాక్టర్ వారు గత కొద్ది రోజుల నుండి గ్రామ ప్రజల అభ్యంతరం మేరకు పనులను నిలిపి వేయగా గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు శనివారం నాడు మైనింగ్ డిపార్ట్మెంట్ తిరుమలగిరి తహశీల్దార్ దర్యాప్తు చేసి అక్కడ మైనింగ్ వల్ల ఎటువంటి ఇబ్బందులు రైతులకు గాని ప్రజలకు గాని ఉండవని చెప్పగా పటేల్ అండ్ కో గ్రానైట్ వారు ఆదివారం రోజున పనులు ప్రారంభించగా గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు వారి స్వలాభం కోసం దాడికి పాల్పడ్డారని మైనింగ్ కాంట్రాక్టర్ సత్యనారాయణ తెలిపారు. గత కొద్ది రోజులుగా మేము వారు అడిగిన సమయం ఇచ్చామని శనివారం రోజున అధికారులు సర్వే చేసి పనులు ప్రారంభించుకోవచ్చు అని చెప్పగా మేము క్వారీ పనులు మొదలు పెడుతుంటే నలుగురు వ్యక్తులు వచ్చి మా పై దాడి చేశారని వారిపై తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

# తెలంగాణకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)..

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. వనపర్తిలో పుట్టి.. అచ్చంపేటలో పెరిగి.. చదువు, సంస్కృతి నేర్చుకొని, కొడంగల్ నుంచి రాజకీయంగా రాణిస్తున్న తాను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయ్యానని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉమ్మడి పాలమూరు జిల్లా రుణం తీర్చుకుంటానని అన్నారు. రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఐదేండ్ల క్రితం వనపర్తిలో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారని తెలిపారు. పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా అని ప్రశ్నించారు. పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదని, మంచితనమని, తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త అని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి అని చెప్పారు. వనపర్తిలో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే 25.50 లక్షల మంది రైతులకు రూ.22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని కోరారు. రూ.7625 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్లకు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని తెలిపారు. 150 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేశారని, దాని కోసం ఆర్టీసీకి రూ.4500 కోట్లు చెల్లించామన్నారు. వనపర్తి సాక్షిగా ఈ రోజు రూ.1000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయన్నారు. స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత తనదేనన్నారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా.. అని మహిళలను ఉద్దేశించి సీఎం అన్నారు. 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా చేశామన్నారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుతో ఇస్తున్నామన్నారు. పదేండ్లలో నిరుద్యోగ యువతకు కేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. కానీ ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో పడుకుని ప్రజల



గురించి ఆలోచించలేదన్నారు. ఆయనే ప్రాజెక్టులు కడితే పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారని ప్రశ్నించారు. వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచించారా అని నిలదీశారు. పదేండ్లలో పాలమూరు ఎత్తిపోతలతో పాటు బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదని, ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయిందని కేసీఆర్ చెప్పాలని నిలదీశారు.

### సైంధవుడిలా మారిన ఎంపీ కిషన్ రెడ్డి

నానా కష్టాలు పడి వరంగల్‌కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి తానే తీసుకువచ్చానని చెబుతున్నాడని, తెలంగాణ అభివృద్ధిపై ఇక్కడి బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డి సైంధవుడిలా తయారయ్యారని సీఎం విమర్శించారు. మెట్రో విస్తరణ అనుమతులు, మూసీ నది ప్రక్షాళనకు నిధులు, రీజనల్ రింగ్ రోడ్డుకు అనుమతులు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణకు ఏదైనా వస్తే తన ఖాతాలో వేసుకుంటున్నారని, ఎన్నికల హామీ మేరకు 12 ఏండ్ల మోడీ పాలనలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. మోడీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో కిషన్ రెడ్డి లెక్కపెట్టి చెప్పాలన్నారు. తెలంగాణలో మోడీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చారని, అవి కిషన్ రెడ్డి, బండి సంజరుకు మంత్రి పదవులని తెలిపారు. సికింద్రాబాద్‌లో వరదలు వచ్చి కొట్టుకుపోతే కేంద్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదన్నారు. ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి హైదరాబాద్‌లో సమీక్షకు వస్తే గల్లీలో ఉన్న కిషన్ రెడ్డి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదామని చెప్పారు. నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో తీసుకువెళ్లారని, కేంద్ర మంత్రి శోభ బెంగళూరుకి మెట్రో తీసుకెళ్లారని అన్నారు. సొంత రాష్ట్రం తెలంగాణకు కిషన్ రెడ్డి ఎందుకు మెట్రో తీసుకురావడం లేదని నిలదీశారు. తనకు భేషజాలు లేవని, తానే స్వయంగా కిషన్‌రెడ్డి ఇంటికి వెళ్లి తెలంగాణ సమస్యలను వివరించానన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన చేస్తే కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోందని, మూసీ ప్రక్షాళనకు ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. పాలమూరు అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా సహించబోనని హెచ్చరించారు. వనపర్తి నుంచే మంచి నాయకత్వం పుట్టుకొచ్చిందన్నారు.

## నేడే ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు..

(మొదటి పేజీ తరువాయి)..



తీసుకోగా, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలను ఉపాధ్యాయ సంఘాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. సాధారణ ఎన్నికలతో పోలిస్తే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు వేసే విధానంతోపాటు ఓట్ల లెక్కింపు విధానంతోనూ ఎంతో విభిన్నత ఉంటుంది. సాధారణ ఎన్నికల్లో అయితే ప్రత్యర్థి కంటే ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా విజేతగా ప్రకటిస్తారు. కానీ ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రాధాన్యత ఓట్ల విధానంలో ఫలితాలు ఎప్పుడు, ఎటు మారతాయో చెప్పడం కష్టం. పోలైన ఓట్లలో 50 శాతం కంటే ఒక ఓటు అధికంగా వచ్చే వరకు లెక్కింపు కొనసాగిస్తారు. ఆ తర్వాతనే విజేతను ప్రకటిస్తారు.

## రోబోలను దించుతాం

వెలికితీసే అవకాశం ఉందని తెలిపారు. ప్రాథమికంగా మనుషులు ఉన్నారని గుర్తించినప్పటికీ నిర్ధారణ చేయలేమని, రెండు రోజులు గడిస్తే మొత్తం వివరాలు బయటకు వస్తాయని చెప్పారు. ఇలాంటి విపత్తు సమయంలో రాజకీయ పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందించాల్సింది పోయి బీఆర్ఎస్, బీజేపీలకు బురద జల్లడం పరిపాటిగా మారిందన్నారు. శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ ప్లాంట్‌లో ప్రమాదం జరిగినప్పుడు ఏ ఒక్కరిని అక్కడికి వెళ్లనీయలేదని, ఇక్కడ జరిగిన ప్రమాదానికి ఏ పార్టీ వాళ్లు వచ్చినా అనుమతులు ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రపంచంలోనే అతి పొడవైన టన్నెల్‌లో అద్భుతంగా రెండువైపులా పనులు నిర్వహిస్తున్నామని, రాజకీయాలకతీతంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రాజెక్టు పనులు పూర్తి చేయడంతో పాటు ప్రమాదంలో చిక్కుకున్న కార్మిక కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఇకనుంచి ప్రాజెక్టు ప్రమాదంలో కార్మికులు చనిపోకుండా రోబోలను సైతం ఉపయోగిస్తామని అన్నారు. సీఎం, మంత్రులు ప్రమాదం గురించి స్పందించడం లేదన్న ఆరోపణలు సరికాదని, ప్రమాదం జరిగిన గంటలోపే ఘటనా స్థలానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీ వచ్చి సహాయ సహకారాలు అందించడం రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీ మల్లురవి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ ఉన్నారు.

